# దీపశ్రీ

కౌరుచీకటి చీరను కట్టుకొనిన
ఈనిశావధూటిని గెల్వలేనటంచు
వేల చింతించుచున్నావు బేలవగుచు
రమ్ము! రమణీలలామ! దీపమ్ము తెమ్ము!
మత్తమాతంగ మల్లంబు మహిమ చూచి
అంకుశము భయమొందునే అంబుజాక్షి?
అంధకారంబు గుహలయం దణగిపోవ
తీసికొనిరమ్ము నవ్వుల దివ్వెయొకటి!

-ఎం.పి.జానుకవి

## అ...

నలుగురి దృష్టిలోను అతనో పిచ్చాడు.

ఆహార్యం విషయం పట్టించుకోడు.

తల సరిగా దువ్వుకోడు, జేబులో దువ్వెనున్నా. అదుందన్న విషయం, వీపు దురదేసినప్పుడూ, ఆ దురద అంచెలంచెలుగా పెరుగుతూ సహనం కోల్పోజేస్తున్నప్పుడూ మాత్రమే గుర్తుకొస్తుంటుంది.

అందరూ ఒకలా చూస్తే, అతను మరోలా చూస్తాడు. రూప్ కన్వర్ 'సతి' మతులు చెడగొడుతుంటే- 'ఎంతందంగా వుంది' అంటాడు. 'ఆడ వాళ్ళకి హక్కులట' అంటే 'ముందు కడుపు రాకుండా చూస్కోమను' అంటాడు.

గాంధీ 'అహింసా పరమోధర్మం' అన్నాడంటే, 'గీత హింసాధర్మం అతన్ని వేస్పంటే వుండాల్సిందే' అంటాడు. పైగా అతన్ని అందరూ బాపూ అనో, మహాత్ముడనో సంబోధిస్తే ఇతను మాత్రం 'కరంచంద్' అంటాడు. ఇలాగే ప్రతి విషయంలోనూ అతనో ఏకసభ్య ప్రతిపక్షి.

అయినా అతనంటే నాకు ఇష్టం.

తాళంకప్ప చెడితే బాగుచేయిద్దామని పట్టుకొచ్చేను. పాతికేళ్ళ కుర్రాడు రివిట్లు ఊడదీసి లీవర్లు పరిశీలిస్తున్నాడు.

అక్కడ కనిపించేడతను. "హల్లో"- అన్నాను.

"వెధవది తాళంకప్ప పోయింది. ఇదిగో దీని ఆధారంతో చేస్తాడేమోనని......" అంటూ ఓ చిన్న తాళం చెవి చూపించేడు.

ఇక్కడా అర్థం కాదు.

కప్పకోసం చెవిగాని... చెవి కోసం...

ఆ మాటే అడిగేను.

కళ్ళు మూసుకుని గభాల్న చేతిని ముందుకి చాచేడు- "ఓ బీడీ వుంటే ఇవ్వండి."

సిగరెట్టిచ్చేను.

"దీనికి ఏడు బీడీలొస్తాయి. మార్చుకుంటా న్లెండి" సిగరెట్ని జేబులో భద్రంగా దాచుకుంటూ-

"మీ పొరుగింట్లో వుంటాడు కదూ. బహు జాగ్రత్త మనిషి. నాకెందుకు తెలీదూ" అన్నాను.

"ఈ చెవి అతనిదే. సైకిల్ది. నాకూ అతనికీ ఒకటే తేడా. అది 'అ'..."

జాగ్రత్తగా చెప్పిన అతని 'అజాగ్రత్త'కి పగలబడి నవ్వేను.

"...కాబట్టి, మా ఇంట్లో పగిలిన దానిమ్మకాయల్లాంటి విరిగిన తాళపు చెక్కలుంటాయి గాని, చెవులుండవు. వాదీ, అతనిదీ ఒకే చెవి అనుకోండి. మునుపట్లా తాళానికి నూకలూ చెల్లవు. నా అజాగ్రత్తకి రూకలూ రాలవు."

-పుష్పా త్రినాథ్


మా ఖాతాదారులకు, శ్రేయోభిలాషులకు "దీపావళి" శుభాకాంక్షలు....!
* ఫ్యాన్లలో ఎన్నోరకాలు ఉన్నా అన్నిరకాల ఫ్యాన్లు దొరికే చోటు ఒక్కటే...! *

ఆఫ్‌సీజన్ తగ్గింపుధరల్లో......
ఉషా, ర్యాలీ, ఓరియంట్, సిన్ని, ఆల్‌మొనార్డ్, క్రాంప్టన్, రవి, సుప్రీమ్ ఫ్యాన్లు అన్నిసైజులలో దొరకును! టేబుల్, సీలింగ్, ఎగ్జాస్ట్, పెడస్టల్ మరియు ఎయిర్‌సర్క్యులేటర్స్, వాల్‌రాడ్‌మోడల్స్ లభించును!

GAYATRI.



సుమీత్, ఉషా, ర్యాలీ మిక్సీలు......
విజయ్, ర్యాలీ, రెక్సోనా, ఉషా, ఇస్త్రీ పెట్టెలు.......
మరియు వాటర్ హీటర్లు....
వాషింగ్ మిషన్లు...
లభించును!

ఆంధ్రప్రదేశ్‌లో అత్యధికంగా ఫ్యాన్ల అమ్మకందారులు:-
శ్రీ సీతారామ ఎలక్ట్రికల్ & ఫ్యాన్సీ స్టోర్స్
సామారంగం చౌక్, విజయవాడ-1. ఫోన్: 74039.

SHAH